## హంద్రీనీవా కాలువకు ఎప్పటివరకు నీళ్లిస్తారో స్పష్టం చేయండి

-విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకుల డిమాండ్


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త:** హంద్రీనీవా కాలువకు ఎప్పటి వరకు నీళ్లిస్తారో సంబంధితశాఖ అధికారులు, ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు నరిశేటి విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, ఇరిగేషన్ బోర్డు రాష్ట్ర మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, టీడీపీ అనంతపురం పార్లమెంటు ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బి.సి.మారెన్న, నాయకులు యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు తదితరులు మాట్లాడారు. ఈ ఏడాది జూలై 20న కాలువకు నీటిని విడుదల చేసి ప్రభుత్వం శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరున్నా గతనెల అక్టోబర్ 21న నీటిని నిలిపివేసిందని దీంతో రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగాల్సి వచ్చిందన్నారు. రైతుల పోరాటం, నాయకుల ఒత్తిడులతో ప్రభుత్వం నీటి విడుదలను పునరుద్ధరించినా నీళ్లు ఎప్పటి వరకు వస్తాయన్నది స్పష్టతలేక రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారిక ప్రకటన విడుదలచేస్తే అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకొంటారని లేకుంటే నీరొస్తుందన్న నమ్మకంతో కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలుసాగుచేసి తీరా కాలువకునీటినినిలిపివేస్తే నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటేశులు, సుంకన్న, సుధాకర్, రామాంజినేయులు, ఆనంద్, వరప్రసాద్ పాల్గొన్నారు.

## కలగళ్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

-హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కూడేరు మండలం కలగళ్ల గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆయన గ్రామానికి చేరుగానే స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆయన స్థానిక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి గడిచిన 3 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే బ్రోచర్లను అందిస్తూ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు, రైతుల కోసం తీసుకొచ్చిన ఆర్‌బీకేలు నేడు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

## అగసర కుంటలో పడి వృద్ధ మహిళ మృతి


నీటిలో తేలిన మహిళ శవం

**పావగడ, నవంబర్ 5 ప్రభాతవార్త :** పావగడ సమీపంలో ఉన్న అగసరకుంటలో పడి భారతి (65) అనే వృద్ధ మహిళ మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. మృతురాలు బంధువులు తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం శిరా రోడ్డులో నివాసం ఉన్న తన ఇంటి నుంచి వాకింగ్‌కు వచ్చి అగసర కుంటపై వెలుగుతుండగా కాలు జారి నీటిలో పడిందని లేవడం చేతకాక నీటిలో ఊపిరి ఆడకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి స్థానిక సిఐ అజయ్ సారధి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంప్రనభుత్వ ఆసుపత్రికి తరలించి మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సెబ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్


కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్

**మడకశిర టౌన్, నవంబర్ 5 ప్రభాత వార్త :** మడకశిర నియోజకవర్గం మొత్తం కర్ణాటక ప్రాంతానికి ఆనుకుని ఉందని కావున ఆ ప్రాంతం నుంచి మద్యం రవాణా కాకుండా ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టాలని స్థానిక ఎక్సైజ్ అధికారులు సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ తెలియజేశారు. శనివారం మడకశిర పట్టణంలో సెబ్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మడకశిర ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉందని దీని మూలంగా ఆ ప్రాంతం నుంచి అధికంగా మద్యం రవాణా అవుతుందని దీంతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన మద్యం దుకాణాలలో మద ంయ విక్రయాలు తగ్గ ముఖం పడుతున్నాయని దీని మూలంగా ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందని కావున ఈ విక్రయాలు బాగా జరిగే విధంగా చూస్తూ కర్ణాటక ప్రాంతం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం రవాణా కాకుండా చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సిఐ నాగరాజురావ్, ఎక్సైజ్ సీఐ భార్గవరెడ్డి, ఎస్సై నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెండు కళ్లు కనపడవు అయినా.. మూడేళ్లుగా పెన్షన్ రాదు


మాజీ ఎమ్మెల్సీకి మొరపెట్టుకుంటున్న బాధితురాలు

**అగళి, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి.బ్యాడిగెర గ్రామానికి చెందిన రేణుకమ్మకు రెండు కళ్లు కనపడవు. పైగా భర్త మృతి చెంది అనాధగా ఉంది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇలాంటి అంధురాలికి మూడేళ్లుగా పెన్షన్ రాదని తన సమస్యను పరిష్కరించ రాదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి బాధితురాలు మొరపెట్టుకుంది. తన తల్లి, మేము ఉమ్మడిగా ఉన్నామన్న నెపంతో ఏకంగా రేషన్‌కార్డు రద్దు చేయడంతోపాటు పెన్షన్ కోత విధించారని, ఒక పక్క కళ్లు కనపడవు, భర్త మృతి చెందారు, ముగ్గురు పిల్లలు తనపై భారంగా ఉన్నారని, ఏదో నెలనెలా కనీసం పెన్షన్ అందజేస్తే పిల్లలను పోషించుకోచ్చని అంధురాలు అంటోంది. ఈ విషయమై అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేసా ్వమి అన్నారు.

## మీ పార్టీ మంత్రి, ఎమ్మెల్యేల కులం ఏది..?

- శంకర్‌నారాయణ నోరు అదుపులో పెట్టుకో..
- కుల రాజకీయాలు వద్దు
- ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై తేదేపా నాయకులు మండిపాటు


మాట్లాడుతున్న టీడీపీనాయకులు

**పెనుకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** మాలగుండ్ల శంకర్ నారాయణ నోరు అదుపులో పెట్టుకో.. మీ పార్టీలో ఉన్న మంత్రి ఉషాశ్రీచరణ్, ఎమ్మెల్యే పద్మావతిలది ఏ కులం అంటూ పెనుకొండ తెలుగు దేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే శంకర్ నారాయణపై మండి పడ్డారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ఇంటిలో సిబిఐ సోదాల విషయంపై ఎమ్మెల్యే శంకర్ నారాయణ అవాకులు చవాకులు విసరడంపై శనివారం ఎన్టీఆర్ కూడలిలో ఆ పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సవిత బిసినే కాదని ఆమె భర్త కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి సవిత కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందుతుందని ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చట్టాలు తెలుసుకుని ఎమ్మెల్యే మాట్లాడితే.. బాగుంటుందన్నారు. శింగనమల నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కోటాలో ఆలూరు సాంబశివారెడ్డి భార్య జొన్నలగడ్డ పద్మావతికి ఎమ్మెల్యే టికెట్ మీ పార్టీ ఎలా ఇచ్చిందని వారు ప్రశ్నించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చరణ్‌రెడ్డి భార్య ఉషాశ్రీ చరణ్‌కు బిసిల కోటాలో మంత్రి పదవి ఎలా ఇచ్చారని, ఆ సమయంలో నీవు ఎందుకు మీ పార్టీని ప్రశ్నించ లేదని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వంలో ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని మీకో న్యాయం తెలుగు దేశం పార్టీకి ఒక న్యాయమా.. అని అన్నారు. బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. బిసిలను రాజకీయంగా అభివృద్ధి చేసింది తెలుగు దేశం పార్టీ అని అన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం పార్థసారధి, సవితాలు పోటీ పడుతున్నారని పార్థసారధినే లీకులిచ్చి సిబిఐతో దాడులకు చేయించారని మాట్లాడటం మీకు సంస్కారం కాదన్నారు. ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు ఎదుర్కొనేలక కుట్రలు, కుతంత్రాలు చేయడం సబబు కాదన్నారు. వైసీపీ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగు దేశంపార్టీ నాయకులు శ్రీరాములు, గుట్లూరు సూర్యనారాయణ, సోమందేపల్లి చంద్ర, త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచు ప్రసాద్, మంజునాథ్, బాలాజీ, ఓబులేసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### నాయనమ్మ అంత్యక్రియల ఏర్పాట్లకు వెళ్లి...

## రోడ్డు ప్రమాదంలో మనవడు మృతి..!

-ప్రమాదంలో మరో నలుగురికి గాయాలు

-మాళాపురంవద్ద అదుపుతప్పి బోల్తాపడిన ఆటో


ఆటో బోల్తాపడి మృతి బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోగాల వంశీ

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఉదయం నాయనమ్మ మరణించగా ఇంటిముందుర వేయడానికిగాను షామియానా తీసుకొస్తూ ఆటో బోల్తా పడి జరిగిన ప్రమాదంలో మనవడు మృతి చెందిన ఘటన ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం మాళాపురం గ్రామంవద్ద చోటు చేసుకొంది. మృతుని స్వగ్రామమైన పెద్ద కొట్టాలపల్లిలో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ హృదయవిదారక ఘటనకు సంబంధించి పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన హరిజన బోగాల ఎల్లమ్మ (75) అనే వృద్ధురాలు శనివారం ఉదయం మరణించింది. దీంతో ఇంటి ముందు వేయడానికిగాను షామియానా కోసం విడపనకల్లుకు వెళ్లి ఆటోలో షామియానా తీసుకొని తిరుగు ప్రయాణమైన వృద్ధురాలి మనవడు హరిజన బోగాల వంశీ (20) నడుపుతున్న ఆటో మాళాపురం గ్రామంవద్దకు రాగానే ఒక్క సారిగా అదుపుతప్పి బోల్తా పడగా అతను తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న మృతుని సమీప బంధువులైన రామాంజినేయులు, సతీష్, చిన్నా, ఈశ్వర్‌లు గాయపడగా వారిని మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఉదయం నాయనమ్మ మరణించిన దుఃఖంలోనూ రెండవ సెమిస్టర్ పరీక్ష రాసి ఇంటికి వెళ్లి షామియానా కోసం వెళ్లి మృత్యువాత పడ్డాడు. కాగా చేతికొచ్చిన ఒక్కగానొక్క కొడుకు ఇలా అర్థాంతరంగా మృతి చెందడంతో తల్లిదండ్రులు మల్లికార్జున, మల్లేశ్వరి బోరున విలపిస్తుండటం అందరినీ కలిచివేసింది. ఒకవైపు తల్లి, మరోవైపు కొడుకు మృతదేహాలను చూస్తూ మల్లికార్జున తల్లడిల్లిపోయారు.

## వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు


శ్రీవారి ప్రాకారోత్సవంలో పాల్గొన్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయ మానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్చన అనంతరం ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు గుండుస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## 7,8,9 తేదీల్లో గ్రామీణ యువతీ యువకులకు క్రీడాపోటీలు

-మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.డిఅమృత్‌రాజ్

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఈనెల 7,8,9 తేదీల్లో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఉరవకొండ పరిధిలోని 17 సంవత్సరాల వయసు పైబడి యువతీ యువకులకు మూడు రోజులపాటు క్రీడా పోటీలు జరుగుతాయని ఉరవకొండ ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7న సోమవారం వాలీబాల్, 8న మంగళవారం కబడ్డీ, 9న క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. ఆయా తేదీల్లో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, కూడేరు మండలాల పరిధిలో వారికి నియోజకవర్గ స్థాయి ఎంపిక కార్యక్రమం క్రీడా పోటీల నియోజకవర్గపు ఇంచార్జులు కృష్ణారెడ్డి, మారుతీప్రసాద్, ఇతర పీడీలచే కొనసాగుతుందన్నారు.

## తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపుకు కృషి చేయండి- డా.శ్రీనివాస్‌మూర్తి


ఓటర్లను అభ్యర్థిస్తున్న టీడీపీ నేతలు

**గుడిబండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుడిబండ మండల పరిధిలోని జంబులబండ పంచాయితీలో తెలుగు దేశం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే అర్హులైన పట్టభద్రుల అప్లికేషన్లను సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్‌కు అందజేశారు. అదే విధంగా ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోతాలూకా కోఆర్డినేటర్ రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు రంగస్వామి, వైస్ సర్పంచు నాగేంద్ర, మంజు, రఘు, రామచంద్ర, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ హత్యను ఖండించిన రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు


మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం నేతలు

**గుడిబండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** అమరాపురం మండల పరిధిలోని హేమావతి శ్రీసిద్దేశ్వర స్వామి పూజారి శశిధర్ హత్యను రాష్ట్ర బ్రాహ్మణ అన్యాక్రాంతుల ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సముద్రాల హనుమంతరావు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం హేమావతిలో పురోహితుడు శశిధర హత్యకు గురి కావడం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీరని లోటని ఆయన దహన సంస్కారాలకు కుల మతాలకు అతీతంగా హాజరవడం ఆయన మంచితనానికి నిదర్శనమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రాహ్మణులు హత్య ఇది ఆరవదని ప్రభుత్వం బ్రాహ్మణులపై చూపుతున్న వివక్షకు ఇదే నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ హత్యపై తక్షణమే విచారణ జరిపి ఈ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో ప్రతి జిల్లాలో కలెక్టర్‌కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. చర్చిలు, మసీదులలోపనిచేసే ఆజీలు, పాస్టర్ల మీద ఎక్కడ దాడులు జరగలేదని, కేవలం పురోహితుల మీద మాత్రమే దాడులు జరగడం యావత్తు బ్రాహ్మణులు భయభ్రాంతులకు గురవుతూ అనుమానాలకు దారితీస్తున్నాయని తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన విషయంలో త్వరితగతిన స్పందించిన సిఐ నాగరాజురావుకు బ్రాహ్మణ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, గురుమూర్తి, వెంకట్రావు, మురళీ, చంద్రమౌళి, రఘు, వాసుదేవ్, శ్రీనాథ్ తదితర బ్రాహ్మణులు పాల్గొని మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు.

## ప్రతి పక్ష నాయకులపై దాడులు అమానుషం

- తెలుగు దేశం పార్టీ నాయకులు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**పెనుకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు చేయడం అమానుషమని తెలుగు దేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని చెప్పడానికి అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న దాడులే నిదర్శనమన్నారు. నిన్నటి రోజు ప్రకాశం జిల్లా నందిగామలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్‌పై వైకాపాకు చెందిన కొందరు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనలో చంద్రబాబునాయుడు వ్యక్తిగత భద్రతా సిబ్బంది చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుకు తీవ్ర గాయాలు పాలవడం బాధాకరమన్నారు. ప్రతిపక్ష నాయకుల పర్యటనపై దాడులు చేయించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు అద్దం పడుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి బుద్ది తెచ్చుకోవాలన్నారు. పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధిపై బురదజల్లే ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. సవితమ్మ ఇంట్లో సిబిఐ దాడులు చేస్తే బికె పార్థసారధి చేయించారని ఆరోపణలు చేయడం శంకర్ నారాయణ కుటిల రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బికె పార్థసారధికి సిబిఐ అధికారులతో దాడులు చేయించే శక్తి ఉంటే నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ అతని తమ్ముళ్లు చేసిన అవినీతిపై సిబిఐ దాడులు చేయించి ప్రజల సొమ్ము సంరక్షించే వారని వారు విమర్శించారు. నియోజకవర్గంలో ఒక వర్గం వైకాపా నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వరకు వెళ్లి ఎమ్మెల్యే శంకర్ నారాయణపై ఫిర్యాదులు చేసిన విషయం వాస్తవం కాదా..? ఇప్పటికైనా వాస్తవాలను ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని బాలబాలికలకు నాణ్యమైన విద్యను అందివ్వడమే ఆర్డిటి ముఖ్య ఉద్దేశ్యం


విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఆర్డిటి సంస్థ ప్రతినిధులు

**ధర్మవరం క్రైం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దర్శనమల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఆర్డిటి ఆధ్వర్యంలో శనివారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎడ్యుకేషన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ మురళీ, రీజనల్ డైరెక్టర్ ప్రమీళ, ఏరియా టీం లీడర్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ మురళీ మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న బాల బాలికలు నాణ్యమైన విద్యను అభ్యసించి వారి కుటుంబాల్లో మంచి మార్పులు తీసుకురావడమే అన్నారు. రీజనల్ డైరెక్టర్ ప్రమీళ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ముఖ్యంగా బాల్య వివాహాలు అరికట్టడానికి ఆర్డిటి సంస్థ ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు కూడా బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చదువకునే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 7న పెన్నహోబిళంలో కార్తీక జ్వాలా దీపోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం ఈఓ కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసిహస్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీన సోమవారమే కార్తీక జ్వాలా దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 8వ తేదీన మంగళవారం చంద్ర గ్రహణం ఉన్నందుకు ఆ రోజు జరుగాల్సిన కార్తీక జ్వాలా దీపోత్సవాన్ని ఒకరోజు ముందే సోమవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని వివరించారు.

## శ్రీలక్ష్మీరంగనాథస్వామికి శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీరంగనాథస్వామి

**మడకశిర నవంబర్ 05 ప్రభాతవార్త;** మండలపరిధిలోని గౌడనహళ్ళి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామికి తిరుమల దేవరపల్లిలో కొండపై వెలసిన శ్రీలక్ష్మీరంగనాథస్వామికి కార్తీకమాస శనివారం సందర్భంగా జమ్మాన్‌పల్లి గ్రామ భక్తులు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరం కూడా స్వామి వార్లకు ఆకు పూజ కట్టించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపించారు. పూజలు తీర్థ ప్రసాదాల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## క్రీడా పోటీల్లో పాల్గొనండి

**అగళి, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 8వ తేదిన క్రీడా సంబరాలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ సత్యసాయి జిల్లా వారు నియోజకవర్గ కేంద్రం మడకశిర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పిడి సంజీవరాయుడు తెలిపారు. 17 సంవత్సరాలు పైబడిన బాలబాలికలు ఈ క్రీడాపోటీల్లో పాల్గొనేవారు పేర్లను నమోదు చేసుకోవచ్చని వారు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తారని, కబడ్డీ, వాలీబాల్‌లో బాలబాలికలు పాల్గొనవచ్చు కానీ, క్రికెట్‌లో బాలురు మాత్రమే పాల్గొనవచ్చని తెలిపారు. 8వ తేది 9 గంటలకు ఈ క్రీడా పోటీల ఎంపిక జరుగునని, పాల్గొనే వారు ఆధార్‌కార్డు తీసుకొచ్చి పేర్లు నమోదు చేసుకుని క్రీడా పోటీల్లో పాల్గొనాలని పిడి సంజీవరాయుడు తెలిపారు. పేర్లు నమోదు చేసుకునే వారు 9440869884లో సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవచ్చున్నారు.

## మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి -ఎడిజె కపర్ది


సమావేశంలో ఎడిజె మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 12న జరగనున్న మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని తమ కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు జడ్జి కపర్ది సూచించారు. శనివారం ఆయన గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, అనంతపురంకు చెందిన శ్రీరామ్ సిటీ ఫైనాన్స్, శ్రీరామ ట్రాన్స్‌పోర్టు, శ్రీరామ్ చిట్స్ సంబంధిత ప్రతినిధులతో సమావేశమయ్యారు. అపరిష్కృత కేసులు రాజీమార్గాన పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నైపుణ్యప్రమాణాలు పెంపొందించుకోవాలి -ప్రొఫెసర్ దేవకుమార్



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త :** నేటి సమాజంలో పోటీతత్వంతో విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యత ప్రమాణాలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి, జెఎన్‌టియు ప్రొఫెసర్ దేవకుమార్ సూచించారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా విద్య దశలోనే సమాజంలో దీటుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. మానసిక శారీరక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ అరవింద్, వైస్‌ప్రిన్సిపాల్ సిద్దేశ్వర్, ఎఓ కేశవరెడ్డి, హెచ్‌ఒడి హరిప్రియ, ప్రొఫెసర్ శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పొదుపు కార్యక్రమం ప్రారంభించిన ధరణి సొసైటీ


రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ధరణి సొసైటీ సభ్యులు

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని టింబక్టు కలెక్టివ్ సహకారంతో నడుపుతున్న ధరణి సొసైటీ రైతులకు శనివారం పొదుపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సిబ్బంది మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ధరణి సొసైటీ అనంతపురం అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో ఉన్న 8 మండలాల్లో ఉన్న దాదాపు 2వేల మందికిపైగా చిన్న సన్నకారు రైతుల కోసం, ధరణి సొసైటీ పనిచేయడం జరుగుతుంది. మొదటి నుంచి సొసైటీ రైతులతో సేంద్రీయ పంటు ముఖ్యంగా చిరుధాన్యాల పంటలు పండించి, ముందుగానే నిర్ణయించిన మార్కెట్ ధర కంటే ఎక్కువ ధఱకు కొనుగోలుచేసి, ప్రాసెసింగ్ చేసి, ఉత్పత్తులకు విలువ జోడించి దక్షిణ భారతదేశంలో వ్యాపారం చేయడం జరుగుతుందని, దీని ద్వారా 2వేల మందికిపైగా చిన్న సన్నకారు రైతులకు ధరణి సొసైటీ సేవలు అందిస్తున్నదన్నారు. అలాగే పెరుగుతున్న వ్యాపారం రీత్యా అలాగే సొసైటీ ఆర్థిక అవసరాల దృష్యా సొసైటీ పాలకవర్గం ఈ రోజున ధరణి సొసైటీ సభ్యులు ప్రతి నెలా రూ.100 నుంచి 500 వరకు పొదుపుచెయ్యాలని నిర్ణయం చేసి, సొసైటీ పాలక వర్గ సభ్యులు 15 మంది ముందుగా ఈ రోజు వాళ్లు పొదుపు చేశారు. అలాగే సొసైటీ అధ్యక్షులు బి.అక్కులప్ప మాట్లాడుతూ.. ఇప్పటి వరకు సేంద్రీయ వ్యవసాయంపైన పని చేసి మన సొసైటీ ఆదర్శంగా ఉంది. అలాగే ఇప్పుడు పొదుపు చేసి మన సొసైటీ ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. సొసైటీ సీఈఓ గొంది మహేష్ మాట్లాడుతూ.. రైతు సహకార సొసైటీలు ఆర్తికంగా బలంగా ఉండటం చాలా అవసరమన్నారు. సభ్యుల భాగస్వామ్యం సభ్యులు సొసైటీ యజమానులుగా ఉండడం కూడా చాలా ముఖ్యం అని అందుకోసం ఈ పొదుపు కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని, ధరణి సొసైటీ సేంద్రీయ వ్యవసాయంలోనే కాదు పొదుపులో కూడా ఆదర్శంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గం, సిబ్బంది, టింబక్టు కలెక్టివ్ నుంచి దుహిత గంగూలీ, ఎం.రమేష్, ఎస్.సుకన్య, పి.శ్రీకాంత , శ్రుతి పాల్గొన్నారు.

## లింగ వివక్షత, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం

-పెద్దముష్టూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం

**ఉరవకొండ, నవంబర్ 5 ప్రభాతవార్త :** లింగ వివక్షత, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ వి.నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలోని ఆర్డీటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పలు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. లింగ వివక్షత సరైంది కాదని ఆడ పిల్లలు మగ పిల్లలతో సమానమని ఆడపిల్లలను పిండస్థ దశలోనే చిదిమివేయడం అనాగరికం, చట్టరితా ్య నేరమన్నారు. బాల్య వివాహాలు చేసి అమ్మాయిల జీవితాలను చిదిమివేయవద్దని వారిని బాగా చదివిస్తే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వేదవతి, సచివాలయ ఏఎన్ఎం హేమలత, కమ్యూనిటీ ఆర్గనైజర్ భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వనరులపై సంఘాల మహిళా లీడర్ల సమావేశం


ఉమ్మడి వనరులపై మాట్లాడుతున్న ప్రకృతి వనం అధ్యక్షులు ప్రసాద్

గాండ్లపెంట, నవంబర్ 5, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని శ్రీశక్తి కార్యాలయంలో ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్ సెక్యూరిటీ(ఎఫ్ఈఎస్) సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి వనరుల పల్లె సంఘా మహిళా సంఘాల లీడర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకృతి వనం అధ్యక్షులు ప్రసాద్ మరియు మండల ఎస్సై మల్లి కార్జునరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరికి పల్లె సంఘాల మహిళా లీడర్లు పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సమావేశంలో ప్రకృతి వనం అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం తీసుకుంటున్న ఆహారం మన అనారోగ్యానికి కారణం అవుతుంది. ప్రజల ఆరోగ్యం మెరుగుపరు కోవడానికి చిరుధాన్యాలు, వేరుశనగ గింజలు, పెసలు, అల సందలు, నువ్వ ఉలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే ఎస్సై మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస, బాల్య వివాహాలు, దిశ యాప్ గురించి మహిళ లకు అవగాహన కల్పించారు. అనంతరం ఏపియం జయంతి మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే పరికి తోటలు పెంచుకొని వారి కుటుంబాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఎఫ్ఈఎస్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ మండలంలో 1000 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాము. ఇంటింటికి పండ్లమొక్కలు పెంచుకొనుటకు 900 కుటుంబాలకు సరఫరా చేశామన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఈఎస్ మేనేజర్ బి.రమేష్ బాబు, మండళ మహిళా సమాఖ్య సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## వివోఏలకు సమీక్షా సమావేశం

**- మహిళా సంఘాల సొమ్మును రికవరీ చేయండి : పిడి నరసయ్య**


సమావేశంలో మాట్లాడుతున్న పిడికె ఎన్ నరసయ్య

నల్లచెరువు, నవంబర్ 5, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో విఓఏల సమీక్షా సమావేశాన్ని ఏపియం రమణమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పిడి నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వెలుగు ద్వారా మహిళా సంఘాలు 8 పెండింగ్ పడి పొందిన సొమ్మును త్వరగా రికవరీ చేయాలని సిసిలుకు సూచించారు. శ్రీనిధి, సిఐఎఫ్ ద్వారా పొందిన రుణాలను మండలంలోని 8 సంఘాలు కట్టకుండా పూర్తిగా నిలిపివేసిన సొమ్మును రికవరీ చేయాలని సిసిలను విఓఏలకు సూచించారు. ఎఫ్ఈజి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని రైతులకు అవగాహన కల్పించి ఒక్కొక్క గ్రూప్‌లో 15 నుండి 20 మంది సభ్యులు ఉండే విధంగా చూసుకోవాలని చిన్న, సన్నకారు రైతులు ఉండాలని పిడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రామిరెడ్డి, రామ్మోహన్, ఏజెయం కామక్షయ్య, సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

## కారు - ద్విచక్రవాహనం ఢీ

- ముగ్గురికి తీవ్రగాయాలు




కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ముగ్గురు క్షతగాత్రులు

నల్లచెరువు, నవంబర్ 5, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లి బస్టాండ్ సమీపంలో ద్విచక్రవాహనం, కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గాయపడిన వారు తురకవాండ్లపల్లికి చెందిన గ్రామస్తులని, ప్రమాదంలో తీవ్రగాయాలైన శ్రీనివాసులు, భార్గవి, బిట్టులను అత్యవసర చిక్సిత నిమిత్తం తనకల్లు ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘనట స్థలానికి చేరుకొని ప్రమాదం జరగడానికి గల కారణాల గురించి విఛారణ చేపడుతున్నారు.

## జనహితమే..అభిమతమై...
## వైఎస్ జగన్ చేసిన ప్రజాసంకల్ప యాత్ర ఓ చరిత్ర

**- రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బొనగిరి వరప్రసాద్‌రెడ్డి**

అనంతపురం రూరల్,నవంబర్05ప్రభాతవార్త:


సీఎం జగన్‌తో బొనగిరి వరప్రసాద్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఓ చరిత్ర అన్ని రాప్తాడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ బొనగిరి వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎంజగన్ ప్రజాసంకల్ప పాదయాత్రచేపట్టి ఐదేళ్ల పూర్తికావడంతో పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకుఇచ్చిన హామీలలోఏడాది కాలంలోనే 90 శాతం అమలుచేసి ప్రజలందరికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తు జగన్‌పాలన ప్రజా సంక్షేమమే అనేధ్యేయంతోముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వంకుల ,మత, పార్టీ బేదాలులేకుండా ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగాపనిచేస్తుంటే ప్రతిపక్షనేతమాత్రం న్యాయ స్థానాల ద్వారఅభివృద్ధికి కుట్రలు కుతంత్రాలుచేస్తు అడ్డుకోవడం జరుగుతుం దన్నారు. జగన్‌పాలన దేశానికిఆదర్శంగా నిలవడంజరుగుతుం దన్నారు. సిఎం జగన్ కరోనాకష్ట కాలంలోకుడా ప్రజలకు,రైతులకుఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాని సంక్షేమబాటలో నడిపించడంఎంతోసంతోషదాయకమన్నారు. జగన్ పాలననుచూచి ఓర్వలేకటిడిపినాయకులుఅసత్య ఆరోపణనులుచేయడం జరుగుతుందన్నారు. టిడిపివారుఎన్ని అసత్య ఆరోపణలుచేసిన ప్రజలువారి మాటలు నమ్మేపోదిసనులోలేరన్నారు. ఇప్పటికైన టిడిపినాయకులుఅసత్య ఆరోపణలు మాని రాష్ట్ర అభివృద్ధిలోపాలుపంచుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇంటికే చేరవేస్తూ చరిత్రను సిఎం జగన్ సృష్టిస్తున్నారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం సిఎం జగన్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మాత్రం కుటీల రాజకీయాలతో అడ్డుపడతూ ప్రజలకు తీవ్ర నష్టం చేయడం జరుగుతుందని ఆయన ధ్వజమెత్తారు.బాబు ఎన్ని అడ్డకుంకులు సృష్టించిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం జగన్ నెరవేర్చుతారన్నారు.

## విజయోత్సవ సంబరాలు

కదిరి, నవంబర్ 5, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పపాదయాత్ర ప్రారంభించి నేటి(ఆదివారం)కి 5 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంలో విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ ఆవరణంలోని దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తామన్నారు. ఈ సంబరాలను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్‌లు, ఎంపిపిలు, జడ్పిటీలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు


లబ్దిదారులతో మాట్లాడుతున్న తహశీల్దార్ రెడ్డిశేఖర్

అమడగూరు, నవంబర్ 5 ప్రభాతవార్త
మండలంలోని పది పంచాయతీల్లో అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇళ్ల మంజూరు అవుతుందని తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ నసీమాలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అహమ్మదాబాద్ పంచాయతీలో నిలువురాతిపల్లి గ్రామంలో ఇళ్లు మంజూరైన లబ్దిదారుల వద్దకు వెళ్లి రెండు మూడు రోజుల్లో డాక్యుమెంట్లను సచివాలయం సిబ్బందికి అందచేయాలని అనంతరం గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ కన్వీనర్ మెడికల్‌స్టోర్ సూరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునియబేగం, డీలర్లు ఉత్తప్ప, నాగరాజు, మల్లికార్జున, సచివాలయం సిబ్బంది, గృహ లబ్దిదారులు పాల్గొన్నారు.

## సవితమ్మను కలిసిన రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు

అమడగూరు, నవంబర్ 5 ప్రభాతవార్త


సవితమ్మను కలిసిన రామాంజులనాయుడు

సత్యసాయి జిల్లా పెనుకొండ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కురుబ మాజీ కార్పోరేషన్ చైర్మన్‌ను సవితమ్మను శనివారం రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రామాంజుల నాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవితమ్మ ఇంటిపై కక్షపూరితంగా ఐటి సోదాలు నిర్వహించడంతో ఆమె ఇంటికి వెళ్లి మావంతు మద్దతు తెలిపి అండగా వుంటామని భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

-సామాజికవేత్త గడ్డం రాజగోపాల్

ముదిగుబ్బ, నవంబర్ 5 ప్రభాతవార్త


ఆర్థిక సాయం చేస్తున్న గడ్డం రాజగోపాల్

మండల కేంద్రంలోని నిరాశ్రయులుగా వున్న రెండు కుటుంబాలకు ధర్మవరం నియోజకవర్గం సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ తనవంతు సాయంగా గ్రంథాలయంలో పనిచేస్తు వికలాంగునిగా వున్న అక్బర్‌కు 10 వేల రూపాయల ఆర్థిక సాయం, అదేవిధంగా కస్తూరిబా కాలనీలో నివాసం వుంటున్న లక్ష్మన్న అనే వ్యక్తికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం శనివారం అందచేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మానవత్వం మంట కలిసిపోతున్న ఈ రోజుల్లో అభాగ్యులకు నేనున్నానంటూ ముందుకు వచ్చి నిరుపేదలైన మాకు ఆర్థిక సాయం చేసి భరోసా నింపారన్నారు. అంతేకాకుండా గత 5 సంవత్సరాలుగా నియోజకవర్గం వ్యాప్తంగా అనేక పేద కుటుంబాలకు, నిరుపేదల పెళ్లిలు, దేవాలయాల నిర్మాణాలకు తనవంతు సాయంగా ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి


సూరిరెడ్డి

అమడగూరు, నవంబర్ 5 ప్రభాతవార్త
మండలంలో జరగనున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటనను విజయ వంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ మెడికల్‌స్టోర్ సూరిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొక్కంటిపల్లి, వడ్డిపల్లి, గొల్లపల్లి, బావిచెరువుపల్లి, నిలువురాతిపల్లి, సంగీతంపల్లి, తిమ్మిరికుంటపల్లి, పత్రావండ్లపల్లిలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## బిజెపి నేత ఔదార్యం..

- సెలూన్ షాపు మరమ్మత్తుకు చేయూత

అనంతపురం సిటీ, నవంబర్ 5 ప్రభాతవార్త


సెలూన్‌షాప్‌ను ప్రారంభిస్తున్న బిజెపి నేతలు

బిజెపి మహిళా నేత ఔదార్యంతో నాయీ బ్రాహ్మణుడికి చేయూత నందించి సెలూన్ షాప్ మరమ్మత్తు చేయించింది. నగరంలోని 26వ డివిజన్‌లో బిజెపి ఐటి సెల్ ఇన్‌చార్జ్ గౌతమ్ అశోక్ నగర్‌లో సెలూన్‌షాప్ నిర్వహిస్తున్న శంకర్‌కు షాపు మరమ్మత్తుకై ఆర్థిక సాయాన్ని అందించారు. గౌతమ్ అందించిన ఆర్థిక సహాయంతో అత్యాధునికంగా చేయిచిన సెలూన్‌షాప్‌ను శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. బిజెపి నేతలు ప్రజా సంక్షేమానికి తోడుగాఉంటారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్య తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు అండగా సీఎం జగన్


పోస్టర్లను విడుదల చేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 5 ప్రభాతవార్త
నాయీబ్రాహ్మణులకు అండగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని నాయీబ్రాహ్మణ కార్పోరేషన్‌డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సెలూన్ షాపులకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండటం హర్షనీయం అన్నారు. ఉచితంగా విద్యుత్ పొందుతున్న లబ్దిదారులకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా ఈనెల 15న సర్టిఫికెట్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతినాయి బ్రాహ్మణునికి వివరించే కరపత్రాలను అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగాకరపత్రాలను నేతలతో కలిసి ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్రకార్యదర్శి నరసింహులు, విజయభాస్కర్, శివకుమార్, మల్లికార్జున, భయన్న, బంకు శీను పాల్గొన్నారు.

## విలేఖరిపై ఎడిఎ చిందులు

-సమాచారం అడిగితే ఇష్టానుసారంగా రెచ్చిపోయిన వైనం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త


ఎడిఎ చెంగలరాయుడు

తానో ఉన్నత స్థాయి అధికారి, సబ్ డివిజన్ పరిధిలో ఎంతో మంది రైతులకు సేవలందించాల్సిన ప్రభుత్వ ఉద్యోగి, రైతుల సమస్యల పట్ల కిందిస్థాయి సిబ్బంది పట్ల సహనంతో వ్యవహరిస్తూ వారందరికి మార్గదర్శకంగా నిలవాల్సిన అధికారి ఆయన. కానీ తాను అధికారిని అన్న విషయాన్ని పూర్తిగా విస్మరించి సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే జర్నలిస్టుల పట్ల విచక్షణను కోల్పోయి చిందులు వేయడం ఆయనకు మాత్రమే సాధ్యం. వివరాలిలా ఉన్నాయి. ఇటీవల కొందరు రైతులు తాడిపత్రిలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి పలు రకాల విత్తనాలు కొనుగోలు చేసి వాటిని విత్తారు. అయితే కొన్నిచోట్ల పొలాల్లో మొలకెత్తకపోగా, మరికొన్ని విత్తనాలు మొలకెత్తినా వాటి ఎదుగుదల సరిగాలేదు. కొన్ని దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన కంపెనీ విత్తనాలు రైతులను నట్టేట ముంచాయి. దీంతో అసలు రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి ఏం జరిగిందన్న విషయాలపై ఆరా తీసేందుకు శనివారం తాడిపత్రి వ్యవసాయ కార్యాలయంలో ఎడిఎ చెంగలరాయుడును అడిగేందుకు వెళ్లిన విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా కోపంతో ఊగిపోయాడు. విలేకరుల ప్రశ్నలను దాట వేస్తూ విలేకరులనే బెదిరించసాగాడు. కార్యాలయానికి వచ్చే రైతులతో కూడా ఇంతకంటే దారుణంగా ప్రవర్తిస్తాడా అన్న అనుమానం తలెత్తుతున్న పరిస్థితి.

## అంతర్జాతీయ పోటీలకు తాడిపత్రి క్రీడాకారుల ఎంపిక

తాడిపత్రిరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త


పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఈ నెల 6వతేదీన నిర్వహించనున్న నేషనల్, ఇంటర్‌నేషనల్ పోటీలకు తాడిపత్రి పట్టణం గన్నెవారివల్లికాలనీలోని మార్షల్ ఆర్ట్స్ జపాన్ చుటోరియా కరాటే ట్రైనింగ్ స్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు శనివారం మాస్టర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో నిర్వహిస్తున్న నేషనల్, ఇంటర్‌నేషనల్ జపాన్ చుటోరియా కరాటే పోటీలకు కట్టా, కుమ్మితి సీనియర్స్, జూనియర్స్ విభాగం నుండి ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర అధికారులు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త


స్వామివారిని దర్శించుకుంటున్న అధికారులు

పట్టణంలోని పురాతన శ్రీ చింతల వేంకటరమణస్వామి వారిని శనివారం రోడ్డు భవనాల స్టేట్ సిఇ రమేష్‌కుమార్, జిల్లా ఈఈ ప్రసాద్‌రెడ్డిలు దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయ విశిష్టతను తెలియచేసి తీర్థప్రసాదాలను అందచేశారు. వారికి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు శేషవస్త్రం కప్పి పూలమాలలు వేసి ఆలయం చి త్రపటం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మురళిస్వామి, రోడ్డు భవనాల అధికారులు పిహెచ్ శ్రీనివాసులు (క్యుసి), ఎఇ మధు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి వార్షికోత్సవం

యాడికి, నవంబర్ 5 ప్రభాతవార్త


ఆలయంలో భజన చేస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామం నగరూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవము శనివారం అయ్యప్ప మాలదారులు, భక్తులు, ధర్మకర్త బాల సుబ్బన్న, గురు స్వామి మద్దిలేటి, రవీంద్ర ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చకులు గోపిస్వామి, గురుస్వామి మద్దిలేటిల చేత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈడిగ వెంకటస్వామి కుమారులు కొండయ్య, తిరుపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అయ్యప్పమాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలదారులు రాఘవ, గంగ రాజు, నాగేంద్ర, విజయ్, నీలకంఠ, మెకానిక్ బాబు, చౌదరి పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు


స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని విబూది, కుంకుమతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవ గ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆకర్షణ పంటల సాగు ద్వారా పెరగనున్న దిగుబడి

శింగనమల, నవంబర్ 5 ప్రభాతవార్త


పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది

ఆకర్షణ పంటలు సాగు చేయడం ద్వారా పంటల దిగుబడి పెరుగుతుందని ఏఓ చిన్నమ్మ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని గోవిందరాయుని పేట గ్రామంలో పరుశురాముడు వేరుశనగ పంటలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సిబ్బంది పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. అనంతరం ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట సాగు చేయడం జరిగిందని, ఫిరోమనాట్రాప్స్ పక్ష స్థావరాలు, వేపగింజల కషాయం, రక్షణ పంటలు సాగు చేయడం ద్వారా దిగుబడి బాగా పెరిగిందని ఆమె తెలిపారు. 5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోయగా 5.5 కెజిల దిగుబడి వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ, రైతులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

తనకల్లు, నవంబర్ 5, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఏనుగుండు తండా సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఎస్సై రాంభూపాల్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ. 34వేలు నగదు, ఒక కారు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రాంభూపాల్ యాదవ్ తెలిపారు.

## ఎంపిక చేసి రెండేళ్లు..పునాదికి ఇంకెన్నాళ్లు..!


రెండేళ్ల కిందట లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులు

తాడిపత్రి, ప్రభాతవార్త
నవరత్నాలు..పేదలందరికీ ఇళ్లు పథకం కింద యాడికి మండలం రాయలచెరువులోని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కొరత పట్టి పీడిస్తోంది. గ్రామంలోని నిరుపేదల నుంచి 118 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికివ్వనున్న పట్టాలకు సంబంధించిన పత్రాలను రెండేళ్ల కిందటే అధికారులు అందజేశారు. మొదట ఎంపిక చేసిన స్థలానికి ఓ గని యజమాని నుంచి కోర్టు చిక్కులు వచ్చి పడటంతో 118 మంది ఇళ్లకు గ్రహణం పట్టడం, రెండోసారి ఆదర్శ పాఠశాల సమీపంలో జాతీయ రహదారి పక్కన ఎంపిక చేసిన స్థలానికి ఉన్నతాధికారుల నుంచి ఉలుకు పలుకు లేకుండా పోవడం లబ్ధిదారులకు శాపంగా మారింది. రెండో సారి ఎంపిక చేసిన స్థలానికి సంబంధించి స్థానిక రెవెన్యూ అధికారులు దస్త్రాల్లో అందంగా లేఔట్ వేసి 200 మందికి సరిపడా ప్లాట్లకు రూపుదిద్దడం బాగానే ఉన్నా ఆచరణ ఆమడదూరంలో కనిపిస్తోంది.ఒక్కో లబ్ధిదారునికి 20ః32 కొలతల వంతున 1.5 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. తూట్రాళ్లపల్లి మజారాలోని సర్వే నంబరు. 113లో ఉన్న 13 ఎకరాల్లో 5 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ఎంపిక చేశారు. సదరు స్థలం ఈతవనం కావడంతో ఏడబ్ల్యూగా మార్చడంలో ఉన్నతాధికారులు చొరవ చూపకపోవడంతో ఇక్కడి పేదల కల ఇంకా నెరవేరడం లేదు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా చొరవ చూపి పేదలకు సొంతింటిని చేరువ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## వీధులను పరిశుభ్రంగా ఉంచుకోండి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త


వీధిలో వారిని పలుకరిస్తున్న జెసి అశ్మిత్‌రెడ్డి

వీధులను పరిశుభ్రంగా వుంచుకోవాలని తెలుగు దేశంపార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని నంకులమ్మపాలెం, తూర్పుపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులను దృష్టిలో వుంచుకుని వీధులను పరిశుభ్రంగా వుంచుకోవాలని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బైకు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

తాడిపత్రిరూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త


గాయపడిన వ్యక్తిని పరిశీలిస్తున్న ఎస్ఐ

పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వున్న ఫ్రెండ్స్ దాబా వద్ద బైకు అదుపుతప్పి కిందపడిన సంఘటనలో యశ్వంత్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. యాడికి మండలానికి చెందిన యశ్వంత్ తాడిపత్రి పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వున్న అర్జాస్ స్టీల్ ప్లాంట్‌లో డ్యూటీ ముగించుకుని మోటర్‌సైకిల్‌పై తాడిపత్రికి వస్తుండగా ఫ్రెండ్స్ దాబా వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్‌పై పడడంతో తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ గౌస్ బాధితున్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రిపోర్టర్ కంబగిరికి గాయాలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త


గాయపడిన రిపోర్టర్ కంబగిరి

పట్టణంలో అన్నదమ్ముల ఆస్తి తగాదాల్లో శ్రీనివాసులు, నాగేంద్రప్రసాద్ ఇద్దరి మధ్య కొన్ని రోజుల నుండి ఆస్తితగాదాలకు సంబంధించి గొడవ జరుగుతుండేది. శనివారం మధ్యాహ్నం రిపోర్టర్ కంబగిరిని చిన్నాన్న తన కొడుకు సాయితో పాటు మరో ఇద్దరు కలిసి రాడ్లతో దాడి చేసి గాయపరిచారు. గాయపడిన కంబగిరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## అసార్ షరీఫ్‌కు అదనపు ఎస్పీకి ఆహ్వానం

అనంతపురం, నవంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో


అదనపు ఎస్పీని ఆహ్వానిస్తున్న దృశ్యం

అనంతపురం రిజర్వు పోలీస్‌లైన్‌లో వెలసిన స్వామివారి అసార్ షరీఫ్ కార్యక్రమం 6/11/22 నుంచి ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ కె.వి.రామకృష్ణ ప్రసాద్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్‌లు ఆహ్వానించారు. ఈ నెల 8న జరిగే గ్యార్వీ కార్యక్రమానికి పోలీసు సిబ్బంది సైతం అందరూ పాల్గొనాలని కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త


గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

పట్టణంలోని విజయ నగర్‌కాలనీలోని పద్మవాణి హైస్కూల్‌లో విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని యల్లనూరు రోడ్డులో వున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా కరప్షన్ ఫర్ ఇండియా ఫర్ డెవలప్ నేషన్ అవినీతి నిరోధము భారతదేశ అభివృద్ధి అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పద్మవాణి హైస్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

యాడికి, నవంబర్ 5 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన రామకృష్ణ (45) అనే వ్యక్తి శనివారం పురుగులమందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కటుంబకలహాలతోనే పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కాలనీవాసులు తెలిపారు. కాగా మృతునికి సంతానం లేదని భార్య ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. కాగా పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

